శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అల్లూరు తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జెసి



**అల్లూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ మంగళవారం పరిశీలించారు. అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై జెసి సమీక్షించారు. ముందుగా గ్రద్దగుంట గ్రామంలో భూముల రీసర్వేపై తహశీల్దార్ శ్రీరామకృష్ణని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సింగపేట సచివాలయాన్ని పరిశీలించి చెలిక సంఘం నందు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాల నిర్మాణాన్ని పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో నాగేశ్వరరావు, ఆర్ఐ సుధీర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసూన, విఆర్వోలు పాల్గొన్నారు.

## ఫీజుల పేరుతో విద్యార్థుల్ని వేధిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం



**కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** ఫీజుల పేరుతో విద్యార్థుల్ని వేధిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు, జనసేన, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించ లేదని విద్యార్థుల్ని నిర్బంధించారన్న విషయాన్ని తెలుసుకున్న జనసేన, పిడిఎస్‌యు నేతలు మంగళవారం శ్రీ చైతన్య పాఠశాల బాధ్యుల్ని నిలదీశారు. ప్రిన్సిపాల్ పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన, పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ విద్యార్థులను ఫీజుల పేరుతో వేధించడం దారుణమన్నారు. విద్యార్థులు ఏదైనా అఘాత్యం చేసుకుంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులను వేధించడం బాలల హక్కుల చట్టం క్రింద నేరమన్నారు. తక్షణమే ఈ చట్టం కింద పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, స్కూలు యాజమాన్యంతో కూడిన కమిటీ ఫీజులను నిర్ణయించి ఆ ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలని కానీ కావలిలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. ఫీజులతో పాటు బుక్స్, యూనిఫామ్‌ల పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఇంతగా దోపిడీ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వారు ఇచ్చే తాయిలాలకు అలవాటు పడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయి, ప్రవీణ్, నయీమ్, నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం



**వెంకటాచలం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** విద్యా వ్యవస్థలో సరికొత్త సమూల మార్పులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల పరిదిలోని చెముదుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యార్దులకు పౌష్టికాహారాన్ని పంపిణి కార్యక్రమానికి జిల్లా పరిషత్ చెర్మన్ అనం అరుణమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లడుతూ ప్రతి పేద విద్యార్థికి కార్పోరేట్ విద్యాను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోమన్ రెడ్డి ప్రతి పాఠశాలను నాడు నేడు క్రింద పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. మద్యాహ్న బోజనం, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, అమ్మఒడి అనేక పదకాలకు శ్రీకారం చుట్టి విద్యా అబివృద్దికి కృషి చేయటం జరుగుతుందన్నారు. విద్యార్దులకు సత్యసాయి బాబ ట్రస్ట్ ముందుకు వచ్చి విద్యార్దులకు పౌష్ఠికాహారం పంపిణి చేయటం అబీనందనీయ మన్నారు. సర్వేపల్లి నియోజరవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు ఉదయం రాగిజావ పంపిణి చేయడంతో విద్యార్దులు ఎంతో ఉత్సహంగా శారిక దృడంగా ఉంటారన్నారు. సత్యసాయి బాబు ట్రస్ట్ ఎంతో మందికి విద్య వైద్య, అనేక రంగాలకు సంబందించిన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సర్వేపల్లి నియోజకవర్గంలో సేవలు అందించి క్రమక్రమంగా జిల్లా మెత్తం ప్రభుత్వ పాఠశాలకు ఈ కార్యక్రము అందజేస్తామన్నారు. విద్యార్దులు ఉపాద్యాయలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట సీఈవో అనందసాయి, జడ్పిసీఈవో చిరంజీవి, విద్యాశాఖదికారి రమేష్, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడివోలు సర్పంచ్ రాములమ్మ, నాయకులు ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య, తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి మాలాధారణ



**నెల్లూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త-హరనాథపురం** నగరంలోని దర్గామిట్టలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్దానంలో అమ్మవారి మాలాధారణ కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. శరన్నవరాత్రులను పురస్కరించుకుని గత 14 సంవత్సరాలుగా భక్తులు భవాని మాలలు ధరించి తమ మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా మారింది. ఈఏడాది 15వ సంవత్సరం 250మంది అమ్మవారి భక్తులు భవాని మాలలు ధరించి అమ్మవారిని ధర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సురవార్జుల రఘురామమూర్తి భక్తులకు శాస్త్రోక్తంగా మాలలు దరింపజేశారు. ఈకార్యక్రమంలో దేవస్దానం సహాయ కమీషనర్, కార్యనిర్వహణాదికారి, ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు , కోవూరు గ్రామ పంచాయతీ పరిధిలో స్పందన నమూన అర్జీలకు సంబంధించి మంగళవారం ఆమె స్వయంగా వెళ్లి ఆ అర్జీలకు సంబంధించిన విషయాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కూడా తమ సమస్యల పరిష్కారానికి స్పందన ద్వారా తెలియజేయడం మంచి పరిణామమే కాని అయితే పరిష్కారం కాని సమస్యలను తీసుకురావద్దని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, శివకుమార్, తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు అర్హులైన లబ్దిదారులకు సచివాలయం కార్యదర్శులు అవగాహన పెంచాలని కమిషనర్ హరిత ఆదేశించారు. మంగళవారం స్థానిక 47వ డివిజన్ కుక్కలగుంట ప్రాంతంలోని సచివాలయాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మిషనర్ వివిధ రికార్డులను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను నిర్దిష్టమైన గడవులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్‌ను సెక్రటరీలు అందరూ క్రమం తప్పకుండా ధరించాలని, యూనిఫామ్ ధరించని కార్యదర్శులకు రెండు పని దినాలు గైర్హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను పర్యవేక్షించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్



**నెల్లూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త-హరనాథపురం** నగరంలోని స్ధానిక పొదలకూరు రోడ్డు ఆపీసర్స్ కాలనీలో ఆదివారం జరిగిన జంట హత్యల కేసుకు సంబందించిన ముద్దాయి ఎస్‌కె రఫిని మంగళవారం పోలీసులు అరెస్టు చేసి మీడియాముందు హాజరుపరిచారు. ఏఎస్పీ హిమవతి సంఘటనకు సంబందించిన వివరాలను వెల్లడించారు. కొత్తూరు, చవటమిట్టపాళెంకు చెందిన ఎస్.కె.రఫి (36) ఆటోనడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. హత్య జరిగిన ముందు రోజు మద్యం దుకాణం వద్ద అదే ప్రాంతానికి చెందిన రమణారెడ్డి, శ్రీకాంత్‌లతో రఫి గొడవపడడం జరిగిందని, మరుసటి రోజు ఆదివారం మద్యం సేవిస్తూండగా తిరిగి గొడవ జరగడంతో మద్యం మత్తులో ఉన్న రఫి మృతులు రమణారెడ్డి, శ్రీకాంతులను కత్తితో పొడిచి హత్య చేసి పరారవడం జరిగిందన్నారు. సంఘటనకు సంబందించి సమాచారం అందడంతో జిల్లా ఎస్పీ విజయారావు ఆదేశాలమేరకు నగర డిఎస్పీ సుభాన్ సంఘటనా స్దలాన్ని పరిశీలించారని, ఆయన ఆదేశాలతో 5వ పట్టణ సిఐ నరశింహరావు ప్రత్యేక బృందాలతో గాలించి నిందితుడు రఫిని పట్టుకోవడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ సమయంలోనే నిందితుణ్ని అరెస్ట్ చేశామన్నారు. ఈకేసును చేధించడంలో 5నగర సిఐ నరశింహరావు, సిబ్బంది సుబ్బారావు, విజయమోహన్, శ్రీనివాసులు తదితరులను ఎఎస్పీ హిమవతి ప్రత్యేకంగా అభినందించారు. నగరంలోని వాణిజ్య, వ్యాపార సముదాయాలలో ప్రజలు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల నేరాలు తగ్గే అవకాశముందని చెప్పారు. ఎలాంటి నేరాలు జరిగినా వెంటనే నేరస్తులను పట్టుకొవచ్చని తెలిపారు.

## స్టూడెంట్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్‌ను విడుదల చేసిన లీడ్

**నెల్లూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** దేశంలోనే ప్రపధమంగా స్టూడెంట్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్‌ను లీడ్ సంస్ధ ప్రారంబించిందని సంస్ధ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమలో వారు మాట్లాడుతు టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌తో బాగస్వామ్యం చేసుకుని మెట్టమెదటి అధ్యయనమన్నారు. దేశంలోని పలు నగరాలు, పట్టనాల్లో ఈ అధ్యయనాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ఈ అధ్యయనంలో హైదరాబాద్ 87 స్కోర్స్‌ను నమెదు చేయగా నాన్ మెట్రో నగరాల్లో సూరత్ ప్రధమస్ధానంలో నిలిచిందన్నారు. ఆత్మనిర భర్ భారత్, ఆత్మవిశ్వాస్ సాధించాలనే లక్ష్యంలో దేశంలోనే అధిపెద్ద ఎడ్ టెక్ కంపెనీనిలీడ్ స్ధాపించిందన్నారు. మెట్రో ఏతర నగరాల్లో తమ సహచర విద్యార్ధులతో పోలిస్తే ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తున్నారన్నారు. లీడ్ విద్యార్థులు అన్నీ అంశాల్లో ఇతర విద్యార్థులతో పోల్చితే ఐదు కీలక అంశాలలో ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నారని వారు పేర్కొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ పరిధిలో పడారుపల్లి, చంద్రమౌళి నగర్‌లలో నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య మంగళవారం పరిశీలించారు. బిల్డింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాలలోని ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరును తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా వేయాలని ఆదేశించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తి వైద్యాన్ని అందించాలని కోరారు. గర్భవతులకు, బాలింతలకు రక్తహీనత తలెత్తకుండా ఉండేందుకు తగిన నివారణా చర్యలు తీసుకోవాలని అర్బన్ వైద్యులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అర్బన్ ప్రోగ్రాం అధికారి వెంకటరమణ, ప్రమోద్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురస్కారాల అందజేత



**నెల్లూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** సిఎన్ఏపిఎస్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నగరంలోని స్ధానికపత్తేఖాన్ పేట లోని నారాయణ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఎజిఎం రమణారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమీలలు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యార్థులు అన్నీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచటం అభినందీచయన్నారు. భవిష్యత్‌లో వారు మరిన్ని విజయాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ రమణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మేలుజాతి పశు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** జిల్లాలోని పశు గ్రామీణాభివృద్ధి సంఘానికి రాష్ట్ర స్థాయిలో అవార్డు వచ్చేలా కృషి చేసిన సంఘం చైర్మన్ జి. విజయకుమార్, కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్యలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యాలయంలో మంగళవారం పాలకవర్గం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాఉతూ జిల్లాలో మేలుజాతి పశుసంపదను ఘనసీయంగా పెంచేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాల్లో ఉన్న పశుసహాయకులు కూడా పాల ఉత్పత్తి పెంపులో పశురైతులకు కావాల్సిన సలహాలు సూచనలు ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలుజాతి దేశీయ మగ జాతి దూడల ఉత్పత్తిపై పశురైతులు కూడా మరింత అవగాహన చేసుకుని కృత్రిమ గర్భధారణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్, సంఘం చైర్మన్ జి. విజయ్‌కుమార్, డైరెక్టర్లు పలువురు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, తదితరులు ఉన్నారు.

## రుణాల విషయంలో దళారులను నమ్మవద్దు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (పీఎంఈజీపీ) క్రింద రుణాలకై దరఖాస్తులు చేసుకున్నవారు దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా పరిశ్రమలకేంద్రం జనరల్ మేనేజర్ మారుతిప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్న ఆయన రుణాలిప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మవద్దన్నారు. అవసరమైన సమాచారం కోసం జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రతించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

## ఆర్మీలో నియామకాల ర్యాలీకి ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** జిల్లాలో జరుగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. నెల్లూరులోని ఏసీస్టేడియంలో ఈనెల 15 నుండి మొదలకానున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబందించిన ఏర్పాట్లను ఆయన మంగళవారం రాత్రి పరిశీలించారు. పోలీస్ బందోబస్తు, బ్యారికేడ్ల ఏర్పాటు, విభాగాల వారీగా ప్రత్యేకశిభిరాల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, ఇంటర్నెట్, ప్రథమచికిత్స తదితర అంశాలపై ఆయన ఈ సందర్భంగా గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీసర్ షాహ్జద్‌కోహ్లీ, జేసీ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు మునిసిపల్ కమీషనర్ దామలచెరువు హరితలతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మీడియతో మాట్లాడుతూ జిల్లాలో 12 సంవత్సరాల తర్వాత ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతోందన్నారు. ముఖ్యంగా అగ్నిపథ్ పథకం కింద తొలిసారిగా అగ్నివీరుల ఎంపిక కార్యక్రమం జిల్లాలో జరుగుతోందన్న ఆయన రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుండి 34 వేలమంది ఈ ర్యాలీలో పాల్గొంటారన్నారు. అందులో జిల్లాకు చెందినవారు 970 మంది వున్నారన్న కలెక్టర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జేసీ, నెల్లూరు మునిసిపల్ కమీషనర్, ఏఎస్పీల పర్యవేక్షణలో జరుగుతున్నాయన్నారు. నగరంలో ర్యాలీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్న చక్రధర్‌బాబు ముఖ్యంగా ఒక మైలు దూరం పరిగెత్తే పరీక్షకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. వర్షం వచ్చినా ఎటువంటి అవాంతరం జరక్కుండా ప్రత్యామ్యాయ మార్గాన్ని గుర్తించామన్న కలెక్టర్ ఈ ర్యాలీ ఈనెల 15 నుండి 26 వరకు జరుగుతుందన్నారు. ఇక జిల్లా నుండి వీలైనంతమంది ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నామన్న కలెక్టర్ అందుకు అనుగుణంగా దారిద్రరేఖకు దిగవున్న వున్న 90 మందిని యువతను గుర్తించి డిఆర్‌డిఏ-సెట్నెల్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

**పారదర్శకంగా ఎంపిక**

కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి షాహ్జద్ కోహ్లీ మాట్లాడుతూ రిక్రూట్‌మెంట్ పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్దులు స్వయంశక్తిపై ఆధారపడే ర్యాలీలో పాల్గొనాలన్నారు. అభ్యర్దులు ఎవరూ దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కేవలంం ప్రతిభ ఆధారంగానే అగ్నివీరుల ఎంపిక జరుగుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్‌డిఓ మలోల, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, మెప్మా పీడీ రవీంద్ర, ఎన్ఐసీ డిఇఓ సురేష్‌కుమార్, డిఎస్పీ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించుకోవాలి





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులను గమనిస్తూ అందుకు అనుగుణంగా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్దులలో అంతరిక్ష విజ్ఞానాన్ని, పర్యావరణ పరిజ్ఞానాన్ని పెంపొందించేదుకు కృషిచేస్తున్న సంగం మండలం గాంధీజనసంఘం గ్రామానికి చెందిన సైన్స్‌టీచర్ ఎన్.సుబ్రమణ్యంకు తమ వంతు తోడ్పాటు అందించేందుకు నెల్లూరురూరల్ ధనలక్ష్మీపురంలోని రెయిన్‌బో స్కూల్ యాజమాన్యం అందజేసిన సంచార సైన్స్ రధాన్ని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. విద్యార్దులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించేలా సంచార సైన్స్ రథంలో చేసిన ఏర్పాట్లను టీచర్ సుబ్రమణ్యం ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్దులలో అంతరిక్ష విజ్ఞానాన్ని, పర్యావరణ పరిజ్ఞానానిన పెంపొందించేకు కృషిచేస్తున్న సైన్స్ టీచర్‌ను, ఆయనకు అండగా ముందుకు వచ్చి వాహనాన్ని సమకూర్చిన రెయిన్‌బో స్కూల్ యాజమాన్యాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్దులలో సైన్స్ పట్ల అవగాహన మరియు ఆసక్తిని పెంపొందించేందుకు ఈ సంచార సైన్స్‌రథం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సైన్స్ టీచర్ సుబ్రమణ్యం చేస్తున్న ఈ కృషికి జిల్లా యంత్రాంగం తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆయన విద్యార్దులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి సైన్స్ పట్ల కనీస పరిజ్ఞానం కలిగి వుండడంతోపాటు విద్యార్థిదశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులు గమనించడం..అందుకు అనుగుణంగా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. కొత్త కొత్త ప్రయోగాలు-ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం అలవరుచుకోవాలన్నారు. అలాగే ప్రతిరోజూ వివిధ రంగాలకు సంబంధించి దినపత్రికలలో వస్తున్న ఎడిటోరియల్స్ చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా 9, 10 తరగతుల విద్యార్దులు క్షేత్రస్ధాయిలో వున్న పరిశ్రమలను విజిట్ చేసేలా స్కూల్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. రెయిన్‌బో స్కూల్ చైర్మన్ సుబ్రమణ్యం, డైరెక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మహాపాదయాత్రకు టిడిపి నేతలు పాల్గొనాలి

**కందుకూరు,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** అమరావతి నుంచి అరసవల్లి వరకు జరుగుతున్న రైతుల మహాపాదయాత్రకు కందుకూరు ప్రాంత తెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ విజ్ఞప్తి చేశారు.రాజధాని రైతుల ఆక్రందనలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ఆయన కోరారు.కందుకూరులో జరిగిన రైతుల పాదయాత్రకు ఈ ప్రాంత వాసులు మద్దతు ప్రకటించారని,అలాగే రెండవ విడుత పాదయాత్రను జయప్రదం చేయాలని విజ్ఞప్త చేశారు.తాను ఈ పాదయాత్రలో పాల్గొంటామనిచెప్పారు.నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు రైతుల చేసే పాదయాత్రలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 17న భూ సమస్యలపై సమావేశం

**కందుకూరు,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** కందుకూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 17న రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సీతారామయ్య తెలిపారు.శనివారం ఉదయం 9గంటలకు సదస్సు ప్రారంమవుతుందని చెప్పారు.గ్రామ,మండల, రెవెన్యూ అధికారులు ఉంటారని వెల్లడించారు.ఆయా గ్రామాలలో భూ సంబంధిత వ్యవహారాలపై చర్చిస్తామని చెప్పారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## రాజకీయ పార్టీలు సర్వేలు.నేతల్లో గుబులు

**కందుకూరు,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** ప్రజలనాడి పసికట్టేందుకు రాజకీయ పర్టీలు సర్వే సంస్థలను నియమించుకున్నాయి.వారు ఇచ్చే నివేదికలను బట్టి పార్టీలో సమూల మార్పులు చేయడానికి రాష్ట్రనాయకత్వం శ్రీకారం చుట్టింది.వైసీపి,టిడిపి,బిజేపి,జనసేన తదితర పార్టీలు వివిధ సర్వే సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్న సంగతి విధితమే.అందులో భాగంగా ప్రతి నియోజక వర్గంలో ఆయా సర్వే సంస్థల ప్రతినిధులు కలియతిరుగుతున్నారు.ప్రజల నాడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.ప్రజా అభిప్రాయం కోసం వారు సర్వేలు చేపట్టారు.ముందస్తు ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు ఈ వ్యూహాన్ని అమలు పరుస్తున్నారు.ఈ సర్వేలు నేతల్లో గుబులు పుట్టిస్తున్నాయి.గత 2019ఎన్నికల్లో ఇప్పటి అధికార పార్టీ వైసీపి సర్వే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తదనుగుణంగా ప్రణాళిక రూపొందించి అభ్యర్థులను నిలబెట్టింది.అనంతరం జరిగిన ఎన్నికల్లో అధికారంలోకిభారీ మెజారిటీతో రాకలిగింది.ఇదే పంథా వైసీపి నేడు అమలుకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ పథకాలు ప్రజల్లో ఏ మాత్రం వెల్లాయో తెలుసుకోవడం,పార్టీపై ఉన్న వ్యతిరేకతను గుర్తించడం,నేతలు పనితీరుపై ఆరా తీయడం,ప్రజలకు ఏంకావాలో తెలుసుకునేందుకు వైసీపి ఒక సర్వే సంస్థతో ఒప్పందం చేసుకుంది.ఇప్పటికే 175 నియోజకవర్గాల్లో ఆ సర్వే సంస్థ ప్రతినిధులు సర్వేలు చేపట్టి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి తొలివిడత నివేదికను అందజేశారు.ఇందులో భాగంగా పార్టీలో సమూల మార్పులు చేపట్టారు.చాలామందికి టికెట్లు ఇవ్వబోము అంటూ స్పష్టం చేయడం కూడా జరిగింది.ఈ సర్వే నివేదికలో మెజారిటీ లభించిన ప్రజా ప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో అవకాశం ఇచ్చేందుకు అదిష్టానం అగ్నిపరీక్ష పెట్టింది.ఈ నెలాకరికల్లా ప్రతి నియోజకవర్గానికి పార్టీ తరుపున ఇన్‌చార్జిని నియమిస్తున్నారు.వారు సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర నాయకులను కలుపుకుని పార్టీని బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావడానికి ఈ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు వైసీపి వర్గాలు పేర్కొంటున్నాయి.ప్రతి నియోజకవర్గంలో సర్వే అనంతరం ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజల్లో వాళ్లకి ఉన్న పలుకుబడిని గుర్తించి గెలవగల వారికే టికెట్లు ఇచ్చేందుకు వైసీపి అదిష్టానం పావులు కదుపుతోంది.ఒక ప్రధాన ప్రతిపక్షం టిడిపి ఈ పాటికే పలు సర్వేలు చేయించుకుంది.వారు ఇచ్చే సూచనలు, సలహాలను బట్టి అదిష్టానం అడుగులు వేస్తోంది.పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రతినియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించి కీలక నేతలకు బాధ్యతలు అప్పజెప్పారు.ఈ పాటికే ఆయా నియోజకవర్గాలలో ఇన్‌చార్జిలు నియమించారు.వారు పార్టీని బలోపేతం చేయడం,వచ్చే ఎన్నికల్లో ఎదుర్కొనేందుకు ప్రజల్లో పట్టు సంపాదించిన ఇన్‌చార్జిలకు కూడా టికెట్టు కట్టబెడతామని అదిష్టానం స్పష్టం చేసింది.దీంతో ఆ పార్టీలో ప్రతి మూడుజిల్లాలకు ఒక పరిశీలకులు,నియోజకవర్గానికి ఒక పరిశీలకులను కూడా నియమించారు.వారు ఎప్పటికప్పుడు కార్యకర్తలు,నేతలను సమన్వయం చేసుకుని ప్రజల్లోకి వేళ్లేందుకు కసరత్తులు చేస్తున్నారు.అటు పార్టీలోనూ, ఇటు ప్రజల్లోనూ ఆయా నియోజకవర్గాల్లో మంచిపేరు తెచ్చుకున్నవారికే అదిష్టానం పార్టీ అభ్యర్థిగా ప్రకటించేం దుకు అంగీకరించారు.సర్వేలు నివేదిక అధాకంగానే అభ్యర్థుల ప్రకటన ఉండటంతో నియోజకవర్గ బాధ్యుల్లో కలవరం ఏర్పడింది.ఇక వైసీపి శాసనసభ్యుల్లో కూడా ఆందోళన నెలకొంది.ఏమైనా ఈ సర్వేలతో నేతల్లో గుడులు బయలుదేరింది.

## జనసేనలో చేరిన కాంగ్రెస్‌పార్టీ కీలక నేతలు



**నెల్లూరు,సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** కాంగ్రెస్ పార్టీలో వివిధ విభాగాల్లో పదువలు అధిరోహించి కీలకంగా వ్యవహరించిన ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ షబ్బీర్, మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుజాతలు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ పిఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ రెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిఏసీ ఛైర్మన్ నాదెండ్ల మాట్లాడుతు జిల్లాలో జనసేన బలోపేతానికి అందరూ కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరంలో గత కొన్ని నెలలుగా అశాంతి, హింస, మానబంగాలు, హత్యలు ఎక్కువైయ్యాయన్నారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం, పోలీసులు పూర్తిగా విఫలం చెందారన్నారు. మహిళలపై అరాచకాలు నానాటికి ఎక్కువైపోతున్నాయన్నారు. డ్రగ్స్ మాఫియా ఆగడాలే మితిమీరుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో ప్రజలు నరకాన్ని చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తూ విపక్షాలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దీనిని తమ ఆపార్టీ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ముఖ్యమంత్రికి తగిన గునపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ ఎన్నికల్లో తప్పక విజయం సాధింస్తుదన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్ధానం తక్కుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగల కిషోర్, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, నాయకులు ప్రశాంత్ గౌడ్, రాజేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



**నెల్లూరురూరల్, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** నిరుపేద ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం 33వడివిజన్ వెంగళరావునగర్ ఎబ్లాక్ నుండి నిర వ్వహించారు. ప్రజలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకొచా ్చరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్రంలో కొనసాగుతోన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని, ఆమేరకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయమని, రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఏ ఇంటికెళ్ళినా మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. మహిళల అండ ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉందన్నారు. బలహీన వర్గాగలకు రాజ్యాధికారం కట్టబెట్టి మంత్రులు, ఉప ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ కరణం హజరత్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో కార్పోరేటర్ కరణం మంజుల తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలివిడత జనసేన డివిజన్ కమిటీల జాబితా విడుదల



**నెల్లూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య :** తమ పార్ట్టీని నగరంలో బలోపేతం చేయటంలో భాగంగా మలివిడగా నెల్లూరు కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని 7 డివిజన్లలో నూతన అధ్యక్ష్య కార్యదర్శులతోపాటూ పూర్తిస్థాయి డివిజన్ కమిటీలను ఏర్పాటుచేయటం జరిగిందని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేరొ ్కన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డితో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ అధ్యక్ష్య కార్యదర్శుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు నగర కార్పోరేషన్ పరిధిలోని 54 డివిజన్లలో తొలివిడదలో కొన్ని డివిజన్స్‌కు అధ్యక్ష్య,కార్యదర్శులను కమిటీలను నియమించటం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండవ విడదలో 7 డివిజన్లకు కమిటీలను ఏర్పాటుచేశామన్నారు. 14వ డివిజన్ అధ్యక్ష్యునిగా ఎస్.అజయ్‌బాబును నియమించామని, మరో 22మందితో కమిటీని ఏర్పాటుచేశామన్నారు. 21వ డివిజన్ అధ్యక్షునిగా పసుపులేటి శరవణతోపాటూ 24మంది సభ్యులతో కమిటీని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అలాగే 42వ డివిజన్ అధ్యక్షునిగా ఎస్‌కె.ఇంతియాజ్, 44వ డివిజన్ అధ్యక్షునిగా తపోహాల మణికంఠ, 46వ డివిజన్ అధ్యక్షులుగా వై.విజయ్‌కుమార్, 48వ డివిజన్ అధ్యక్షులుగా రాజపుత్ర సుజన్ సింగ్, 52వ డివిజన్ అధ్యక్షునిగా ఎస్‌కె.షఫీను నియమించామన్నారు, త్వరలో 54 డివిజన్లలో కమిటీలను ఏర్పాటుచేయటం ద్వారా పార్టీనీ మరింతం బలోపేతం చేయనున్నామని స్పష్టంచేశారు. నూతనంగా ఏర్పడిన కమిటీలు నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరే ఖ విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య వంతులను చేయ్యాలని కోరారు. నగరంలో శాంతి భద్రలను లోపించాయని, హత్యలు, మానబంగాలు, దొపిడీ, దొంగతనాలు, మహిళలపై అత్యాచారాలు నానాటికి ఎక్కువై పోతున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వం, పోలీసులు పూర్తిగా విఫలం చెందారాన్నరు. రానున్న రోజుల్లో పవన్‌కళ్యాణ్‌ను ము ఖ్యమంత్రిని చేయటమే ద్యేయంగా అందరూ పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, రాజు, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాని.. నోరు అదుపులో పెట్టుకో



**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం :** నాని తెలుగుదేశం పార్టీలో నువ్వు రాజకీయలబ్ధి పొంది, పార్టీ మారి మా నాయకుడైన చంద్రబాబుని అసభ్య పదజాలంతో మరోసారి దూషిస్తే నీ నాలుక చీరేస్తానని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి అల్టిమేటం జారీ చేశారు. మంగళవారం నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో కొడాలి.నాని చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నగర నియోజకవర్గ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొడాలి.నానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఫ్లెక్సీ ఫోటోను చెప్పులో కొడుతూ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తరుణంలో పోలీసులు అడ్డుకోగా, కోటంరెడ్డి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తూ, తాము నానిని తగులబెట్టడం లేదని దిష్టిబొమ్మని మాత్రమే తగులబెడుతున్నామని దానిని కూడా మీరు అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన పోలీలసులను హెచ్చరించారు. అదే సందర్భంలో కార్యకర్తలు సైతం పోలీసు జులుం నశించాలంటూ వారికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చెయ్యడంతో కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులకు నేరుగా కోటంరెడ్డి తమను అడ్డుకుంటే తాము వెనకడుగు వెయ్యబోమని తాము తిరగబడేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అనడంతో పోలీసులు ఊరుకున్నారు. దాంతో ఉద్రిక్తత వాతావరణం సద్దు మణిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నాని నీ పుట్టు పూర్వోత్తరాలు కూడా తెలియని నువ్వా చంద్రబాబుని విమర్శించేదని అన్నారు. నీ పుట్టుక గురించే నీకే సరిగా తెలియదు నువ్వా చంద్రబాబుని బూతులు మాట్లాడేదని ధ్వజమెత్తాడు. 2024లో టీడీపీ అధికారంలోకి రాగానే అతనిని మా కార్యకర్తలే పరిగెత్తించి పరిగెత్తించి కొడతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నానికి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలతో భయపడ్డ గుడివాడ రౌడీ ఎక్కడికో వెళ్ళి దాక్కున్నాడని ఏద్దేవా చేశాడు. చంద్రబాబునాయుడు మాకు నేర్పిన సంస్కారంతో ఇప్పటి వరకు ఒపిగ్గా ఉన్నామని, ఇలాగే మరోసారి మాట్లాడితే మాత్రం ఇక సహించేది లేదని ఆయన హెచ్చరించారు. నానికి కళ్ళు నెత్తికెక్కి తండ్రి సమానుడైన చంద్రబాబుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ఇకనైనా నాని నోరు అదుపులో పెట్టుకుని మాటలు మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కోటంరెడ్డి నానిని ఉద్దేశించి తీవ్రంగా హెచ్చరించారు. మంత్రి పదవి కోసం ఇంత నీచంగా మాట్లాడే నాయకులు వైకాపాలో తప్పా మరే పార్టీలో లేరని విమర్శించారు. త్వరలోనే ఈ రాష్ట్రం నుంచి నాని తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. అలాగే పోలీసుకు అన్యాయం చేయనప్పుడు ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని, పోలీసుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అవసరమైతే పోలీసులపై తిరగబడైనా కార్యకర్తలను కాపాడుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఆందోళనలో పిట్టి.సత్యనాగేశ్వరరావు, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, తిరుమలనాయుడు, సాబిర్‌ఖాన్, మామిడాల.మధు, కువ్వారపు.బాలాజీ, జహీర్, ప్రశాంత్, మొయినుద్దీన్, ఆకుల.హనుమంతు, విజయ, శ్రీదేవి, మంగమ్మ, ప్రవీణ్, జాకీర్, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్. నౌషాద్, నాగేంద్ర, హయాత్ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎనర్జి సిబ్బంది సమస్యలపై వినతి పత్రం



**కలువాయి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కలువాయి మండలంలోని విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఎనర్జి సిబ్బంది వారి సమస్యలపై మండల విద్యుత్ శాకాధికారి విజయలక్ష్మీకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. విధి నిర్వహణలో పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొని వెళ్లారు. సిబ్బంది తెలిపిన పలు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చూపే దిశగా ప్రయత్నిస్తామని ఏఇ విజయలక్ష్మి తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఎనర్జి సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రత్యేక రెవిన్యూ సదస్సు



**ఉదయగిరి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** తహసిల్దారు కార్యాలయంలో మంగళవారం తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు గురువారం ఉదయం 10 గంటలకు ఉదయగిరి తహసిల్దారు కార్యాలయంలో భూ సంబంధిత సమస్యలపై రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కనుక మండలంలోని రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.భూసమస్యలు ఉన్నవారు తమతమ భూమికి సంబంధించిన రికార్డులతో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ఆర్థిక సంక్షోభాన్ని సృష్టిస్తున్న ముఖ్యమంత్రి

**నెల్లూరురూరల్, సెప్టెంబరు13 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం ముసుగులో రాష్ట ంలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ ఆరోపించారు. టిడిపి రూరల్ ఇన్‌చార్జ్, జిల్లా పార్టీ అద్యక్షులు అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరురూరల్ మండలం పొట్టేపాళెం గ్రామంలో బాదుడేబాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం అరాచకపాలన సాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ప్రజలు టిడిపికి అండగా ఉన్నారని వివరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు ఇప్పుడు ప్రకటించడం అన్యాయం




**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు ఇప్పుడు ప్రకటించడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాల నుంచి కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు అందించకుండా జాప్యం చేసి ఇప్పుడు ప్రకటించడం అన్యాయమని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ మోసపూరిత మాటలు నమ్మరన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా కులాంతర వివాహాలను ప్రోత్సహించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 75 శాతం నిధులను వివిధ పథకాలకు మళ్లించి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల కార్పొరేషన్ నిధులను లబ్దిదారులకు చెందకుండా అమ్మఒడి, వివిధ పథకాలకు మళ్లించిందని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను, సబ్ ప్లాన్ నిధులను ఎస్సీల అభ్యున్నతికి, లబ్దిదారులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మొండిచేయి చూపిందని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని కళ్యాణలక్ష్మి, కులాంత వివాహాలకు ప్రోత్సాహకాలు ఇప్పుడు అందజేస్తామని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం దళితుల విద్యా, వైద్యం, సంక్షేమ పథకాలు తుంగలో తొక్కి అనేక విధాలుగా దళితులను ఇబ్బందులు పెడుతుందన్నారు. మూడు సంవత్సరాల నుండి ఏ ఒక్క పథకం కూడా అమలు చేయకుండా రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమానికి గండికొట్టారన్నారు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలు దళితులకు అందేలా పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో జరుగుమల్లి వెంకటరత్నం, ప్రసాద్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో చిన్నారి కిడ్నాప్ కలకలం

**ఉదయగిరి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ఉదయగిరి పట్టణంలో ఒ పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారి కిడ్నిప్ కలకలం సృష్టించింది. 8 వ తరగతి చదువుతున్న ఒ చిన్నారిని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి మాస్కులు ధరించి చిన్నారిని తీసుకొని వెళ్లి ఉదయగిరి శివార్లలలో ఉన్న అడవిలో ఒ చెట్టుకు కట్టి వేయడం జరిగింది. సమీంలో ఉన్న కొంతమంది గుర్రెల కాపర్లు చూసి పరుగులు తీయడంతో గుర్తు తెలియని వ్యక్తులు పారిపాయారు.గు ర్రెల కాపర్లు చిన్నారి కట్టు విప్పి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు విచారిస్తున్నారు.ఈ సంఘటన ఉదయగిరిలో సంచలనం అయింది.

## చింతలదేవి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** జిల్లాలో తలమానికంగా ఉన్న చింతలదేవి ఫారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎల్‌డీఏ ఛైర్మన్ జి. విజయకుమార్ తెలిపారు. కోవూరులోని కొత్తూరులో ఉన్న పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3.80 కోట్ల వ్యయంతో చింతలదేవిలో ల్యాబ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో మేలుజాతి పశు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రైతులు సెక్స్‌డ్ సార్టెడ్ సెమన్‌పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడి పశుసంవర్ధక శాఖలో పాడి రైతుల కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా పశువుల ఆరోగ్యం కొరకు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అంబులెన్స్ ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. పాడి రైతులకు పశుకిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా, బ్యాంకుల ద్వారా 2 లక్షలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో అముల్ సహకారంతో ఎంపిక చేసిన గ్రామాల్లో పాల ఉత్పత్తిని పెంచి రైతులు అందించిన పాలకు గిట్టుబాటు ధర అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీఎల్‌డీఏకు రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చేలా చర్యలు తీసుకున్న డాక్టర్ సోమయ్యను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమయ్యను శాలువాతో సత్కరించి సన్మానిం చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ డాక్టర్ నరేష్, డైరెక్టర్లు ఉన్నారు.

## సేంద్రీయ ఉత్పత్తుల అమ్మకాలకై షాపుల కేటాయింపు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** జిల్లాలో సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు తాము పండించిన ఉత్పత్తులను అమ్ముకొనేందుకు నెల్లూరు ఫత్తేఖాన్‌పేటలోని రైతుబజార్‌లో షాపులు కేటాయించనున్నట్లు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్న జేసీ సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. షాపుల కేటాయింపుకై జిల్లా అగ్రిట్రేడ్-మార్కెటింగ్ అధికారి (9182361352) ను సంప్రతించాలని జేసీ ఆ ప్రకటనలో సూచించారు.

## ఈసెట్‌లో 46వ ర్యాంక్ సాధించిన విద్యార్థికి అభినందనలు



**కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఎపిఈసెట్ ఫలితాలలో కావలి వాయునందన ప్రెస్‌రోడ్డు వీధికి చెందిన సాయిపాండు రంగారావు 46వ ర్యాంక్ సాధించాడు. హైదరాబాద్‌లోని కాచిగూడ వైశ్యసమితి గృహంలో అవోపా బ్యాంక్‌మెన్ చాప్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పి.వి.రమణయ్య చేతుల మీదుగా విద్యార్థి సాయిపాండురంగారావుకి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఎమ్‌సెట్, నీట్, జెఇఇ మెయిన్స్ ఫలితాలలో వెయ్యి లోపల ర్యాంకులు సాధించిన వైశ్య విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. అందులో భాగంగా 46వ ర్యాంక్ సాధించి ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని సాయిపాండురంగారావు, ఆయన తల్లిదండ్రులు విఠల్‌సాయిబాబు, పార్వతిలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిపాండురంగారావు మాట్లాడుతూ తన తండ్రి ఒక దుకాణంలో గుమస్తాగా చిరు ఉద్యోగం చేస్తూ కుటుంబ పోషణతో పాటు తన విద్యకు సహకరించారన్నారు. దీనికి తోడు మామయ్య, అత్తమ్మ మాదాల విజయశంకర్, తులసి, పిన్నమ్మ కామాక్షమ్మ తోడ్పాటు మరవలేనిదన్నారు. ఇంకా ఉన్నత చదువులు చదివి కావలికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాజీ గుప్తా, రమానందం, జగ్గయ్యలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కుట్టుశిక్షణ పొంది కుటుంబాలకు ఆసరాగా నిలవాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఎంతో క్రమశిక్షణతో కుట్టు శిక్షణ పొంది వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సంయుక్త సేవా సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ బెజవాడ విజయ దంపతులు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని మంగళవారం వారు సందర్శించారు. శిక్షణ పొందుతున్న మహిళలకు సంస్థ సహకారంతో 72 మొక్కలను డాక్టర్ బెజవాడ రవికుమార్ దంపతులు అందజేశారు. అనంతరం బెజవాడ దంపతులను శిక్షణ పొందుతున్న మహిళలు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బెజవాడ దంపతులు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ చేస్తున్న సేవల్లో ఉచిత కుట్టు శిక్షణ ద్వారా ఎంతో మంది మహిళలు తమ కాళ్ళ మీద నిలబడి జీవనోపాధి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, కుట్టు శిక్షణ శిక్షకురాలు ఆయిూషా, మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**బుచ్చి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్‌సొసైటీ వారి ఆద్వర్యంలో వినూత్న తరహాలో దుప్పట్లు పంపీణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పగటిపూట బిక్ష మెత్తి రాత్రిపూట ఫుట్‌పాత్‌లపై నివశించే వారికి ఈ దుప్పట్లుపంపీణి చేశారు. దుప్పట్లు పంపీణి కూడా రాత్రి పూట ఫుట్‌పాత్‌లపై పడుకొని వున్న వారి వద్దకు వెళ్లి దుప్పట్లు పంపీణి చేసి వచ్చారు. ఈ సందర్బంగా సొసైటీ అద్యక్షులు యజ్ఞాని భాషా మాట్లాడుతు ఇటువంటి పేదవారికి దుప్పట్లు పంపీణి చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో పఠాన్ రహమతుల్లాఖాన్ తదితరులున్నారు.

## పందెపురాయుళ్ళు అరెస్టు



**జలదంకి, సెప్టంబర్13, ప్రభాతవార్తః** జలదంకి మండలం హనుమ కొండ పాళెం శివాలయం వెనుకభాగాన కోడి పందాల నిర్వ హిస్తున్న ఆరు మందిని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ ఆంజనేయులు తెలియజేశాడు. యువకులు కొడిపం దాలు వేస్తున్నట్లు సమాచారం అందుకొని దాడులు చేశామని ఈసందర్బంగా రెండు పుంజులుతోపాటు 15,180రూపాయల నగదు స్వాదీనం చేసుకున్నట్లు ఆయన వివరించాడు. వీరిని కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఎస్.ఐ తెలిపాడు.

## రికార్డులలో తప్పులు దొర్లాయి సరిచేయండి



**జలదంకి, సెప్టంబర్13, ప్రభాతవార్తః** జలదంకి మండలం లింగరాజుఅగ్రహారంకు చెందిన కొందరు రైతులు మంగళవారం తహసిల్‌దార్‌కార్యాలయాలని తరలివ చ్చి తమ పొలాలకు సంబందించి రికార్డులలో తప్పులు దొర్లాయి సరిచేయాలని విజ్ఞప్తిచేశారు. డిప్యూటి తహసిల్‌దార్ భరత్‌కుమార్‌ను కలశారు. సర్వేనంబర్ల వారీగా వివరాలను తెలియజేశారు. కొందరి ప్రోద్బలంతో తమకు అన్యాయం జరిగేలా మార్పుచేశారని ఆరో పించారు. విచారించి తగున్యాయం చేయాలని వేడుకున్నారు. లేదంటే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకుపోతామని అన్నారు.

## చిన్న అన్నలూరులో గడపగడపకూ మన ప్రభుత్వం



**కలిగిరి, శప్టెంబర్13, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని చిన్న అన్నలూరు, తూర్పు దూబగుంట పంచాయితీలలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వంకార్యక్రమంజరిగింది. స్తానికి యంఎల్‌ఏ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్న ఈకార్యక్రమంలో మొదట చిన్నఅన్నలూరు సచివాలయాన్ని సందర్సించిన మేకపాటి అక్కడి రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సచివాలయ శిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోగడపగడపకూ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న అబివృద్ధి కార్యక్రమాల్ని ప్రజలకు తెలియజేశారు. తూర్పు దూబగుంట గ్రామంలోవాటర్‌ప్లాంటు ప్రారంబోత్సవలో పాల్గొన్న యంఎల్‌ఏ అనంతరం గ్రామంలో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోమండలంలోని అధికారులు ,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన పంచాయితీనిదులు గోల్‌మాల్ జరగడం, సర్పంచిపై పిర్యాదులు వెళ్లడంతో గ్రామంలో ఎలాంటి సంఘటనలూ జరకుండా పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్ద విద్యార్థులకు ఉపయోగకరం



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుందని ఎంపీపీ టి. పార్వతి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆమె పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. భోజనం రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకంలో ముఖ్యమంత్రి మంచి మార్పులు తీసుకువచ్చారన్నారు. పౌష్టికాహారమైన గుడ్డుతో పాటు బలవర్థకమైన ఆహార మెనూను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోయాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంఈవో రహీమ్, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణిలు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆవిష్కరణాత్మక ఆలోచన పోటీలో గీతాంజలికి ప్రథమ స్థానం




**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ఆధ్వర్యంలో అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్ విశ్వవిద్యాలయాల ఆవిష్కరణాత్మక ఆలోచన పోటీల్లో కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకుని తమ కళాశాల పేరుప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ఆవరణలో ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రీడలపై అవగాహన కల్పించేలా దృష్టి పెట్టడం జరిగిందన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల పేరుప్రతిష్టలను తీసుకువచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రథమ బహుమతి పొందిన వారిలో విద్యార్థులు జి. హేమంత్ యాదవ్, ఎస్కే సల్మలకు వెండి నాణేలు కూడా బహూకరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పెంచల నరసయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## షాదీ తోఫాకు చదువుతో ముడి పెట్టడం సరి కాదు



**నెల్లూరు టౌన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 1వ తేది నుంచి అమలు చేయనున్న షాదీ తోఫాకు చదువుతో ముడి పెట్టడం ఎంతవరకు సమంజసమని ఇండియన్ నేషన్ లీగ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సమీ హుస్సేనీ ప్రశ్నించారు. నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో ఆయన మా ట్లాడుతూ వధూవరులు విద్యావంతులు కాబడి ఉండడం మంచిదే. అయితే ముస్లీం మైనారిటీస్‌లో అధికులు చాలా వరకు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారేనని ఫలితంగా వీరిలో నిరక్షరాస్యత ఎక్కువ అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మైనారిటీస్ పట్ల చిత్తశుద్ధి చూపి అన్ని రంగాల్లోను ప్రాధాన్యత చూపి ఉంటే నేడు మంచి స్థాయికి చేరుకుని ఉండేవారని పేర్కొన్నారు. షాదీ తోఫాకు వధూవరులు ఇద్దరు కనీసం 10వ తరగతి చదివి ఉండాలని నిబంధన పెట్టడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ విషయంలో పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. పేదరికంలో ఉన్న వారు తమ బిడ్డల చదువుకు దూరంగా పెట్టి ఉంటారు, ఎందుకంటే వారి వద్ద బిడ్డలకు స్కూల్‌కు పంపించే పరిస్థితి ఉండదన్నారు. షాదీ కానుక తీసుకోవాలంటే పదో తరగతి అమ్మాయి, అబ్బాయి చదివి ఉండాలని పెట్టిన నిబంధన తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. షాదీ తోఫా పథకం ఎలా ఉందంటే పేదలకు అన్నదానం చేస్తున్నాం కానీ, అన్నదానం వచ్చే వాళ్లు కారులో రావాలి అని నిబంధన పెట్టినట్టు ఉందన్నారు. ఈ పథకం నిజంగా పేదల కోసం పెట్టి ఉంటే ఆ పదో తరగతి కండిషన్ తీసేయండని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు కూడా విద్యతో ముడి పెట్టగలుగుతారా అని ప్రశ్నించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



**సైదాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుమ్మల తలుపూరు అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సైదాపురం ఎస్ఐ ఎం.ఉమాశంకర్ తన సిబ్బందితోతో కలిసి మంగళవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల తలుపూరు అటవీ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ దాడుల్లో పది మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు మోటారుసైకిళ్లు, ఒక ఆటో, రూ.10,700 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది రైటర్ వీరభద్ర, సిరాజ్, షకిల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి వనరుల జీవన వైవిధ్యంపై అవగాహన




**సైదాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో తహసీల్దారు పి.కృష్ణ అధ్యక్షతన ఉమ్మడి వనరులు జీవన వైవిధ్యం అభివృద్ధిపై గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక అవసరాల కోసం మేత పోరంబోకు భూములపై, పర్యావరణ పరిరక్షణ, జీవజంతు సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, చైతన్య జ్యోతి చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించాలి




**సైదాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల పరిధిలోని చీకవోలు, చాగణం గ్రామాల్లో ఉన్న సచివాలయాలను ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హులైన లబ్దిదారులకు అందే విధంగా సచివాలయ సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా సమయపాలన కచ్చితంగా పాటించాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట వీఆర్వో రమాదేవి, పంచాయతీ కార్యదర్శి చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## మానసిక దివ్యాంగులకు కిట్లు వితరణ



**నెల్లూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** మానసిక దివ్యాంగులకు అవసరమైన ఒక్కొక్కరికి రూ.8వేలు విలువ చేసే కిట్లను నగరంలోని రెడ్‌క్రాస్ సెంటర్‌లో ఉన్న ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్‌లో సీఆర్‌సీ వెంకటాచలం దివ్యాంజన్ సంస్థ సౌజన్యంతో విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు వారు ఇంటి వద్ద ఉపయోగించుకునేలా వస్తువులను 34 మంది పిల్లల తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి మాట్లాడుతూ స్పాస్టిక్ సెంటర్‌కు భోజన వసతి, రవాణా సదుపాయాలతోపాటు, దివ్యాంగులకు ఉపయోగపడేలా పలు రకాల శిక్షణను అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే మునుముందు ఆట స్థలం, సంబంధిత సిబ్బంది నియామకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్పాస్టిక్ సెంటర్‌కు రెడ్‌క్రాస్ సంస్థలన్నింటిలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఇండియన్ రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎంవి.సుబ్బారెడ్డి, ఎంసీ సభ్యుడు రాజేంద్రప్రసాద్, కన్వీనర్ వెంకురెడ్డి, కార్యదర్శి మస్తానయ్య, స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపాల్ గురునాధరావు, కోఆర్డినేటర్ జీవి.రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ కిరణ్‌దీక్షితులు జన్మదినాన్ని పురస్కరించుకుని చిరంజీవి ఐ బ్యాంక్ అధ్యక్షుడు సుధీర్ అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విన్నకోట.శివ, బాలశెట్టి.కిషోర్, చంద్ర, మురళిరాజు, బాలచెన్నయ్య, మాజీ ఎన్‌జీవో అధ్యక్షుడు చక్రధర్‌లు పాల్గొన్నారు.

## ప్లేట్‌లెట్స్ కోసం రక్తదానం చేసిన విఆర్‌ఒ



**వింజమూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** ఒక మహిళకు అత్యవసరమైన పరిస్థితిలో ప్లేట్‌లేట్స్ తగ్గడంతో వెంటనే స్పందించిన శంఖవరం విఆర్‌ఒ వీరదిమ్మె లక్ష్మణ్‌రెడ్డి రక్తదానం చేశాడు. తన ఉదారతను చాటుకొని ప్రజల ప్రశంసలను అందుకున్నాడు. ఒక మహిళకు మంగళవారం ప్లేట్‌లేట్స్ తగ్గడంతో ఆమె బంధువులు ప్లేట్‌లెట్స్‌కోసం రెడ్‌క్రాస్ సభ్యులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న వింజమూరులో ఇటీవల నూతనంగా ఏర్పడిన రెడ్‌క్రాస్ బృందం ఎబి పాజిటివ్ బ్లెడ్ గ్రూపు కలిగిన సభ్యులకు సమాచారం అందించారు. వారిలో విఆర్‌ఒగా పనిచేస్తున్న లక్ష్మణ్‌రెడ్డి సదరు మహిళకు రక్తం అందించేందుకు సుముఖతను వ్యక్తంచేశారు. మరో ముగ్గురు కూడా రక్తదానం చేసేందుకు ముందుకు రావడంతో అందరు వింజమూరునుండి నెల్లూరు రెడ్‌క్రాస్ కా ర్యాలయానికి చేరుకున్నారు. ఆమహిళకు అవసరమైన రక్తాన్ని అంద జేశారు. అరుదుగా దొరికే బ్లెడ్‌గ్రూప్ కావడం, దాతలు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని రెడ్‌క్రాస్ సభ్యులు తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రశంసించారు. విఆర్‌ఒలక్ష్మణ్‌రెడ్డిని తహసిల్దార్ చొప్పారవీంద్రబాబు, రెవెన్యూ సిబ్బంది అభినందించారు. లక్ష్మణ్‌రెడ్డితో పాటు మద్దూరి మహేష్, పి.చరణ్, విశ్వనాథ్ తదితరులు రక్తదానం చేశారు.

## చేయూత లబ్ధిదారుల జాబితా పరిశీలన



**వింజమూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ, బిసి ,మైనార్టీ వర్గాలకు సంబంధించి 18,750రూపాయలు నగదును అందించే పథకమైన వైఎస్ఆర్ చేయూతలో లబ్ధిదారుల జాబితాను మంగళవారం ఎంపిడిఒ స్వరూపరాణి క్షేత్రస్థాయిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను నివాసాలకు వెళ్ళి పరిశీలించారు. ఈనేపథ్యంలో ఈ ఏడాదికి గాను కొత్తగా అర్హులైనటువంటి మండల కేంద్రంలోని బిట్-3 పరిధిలో చిట్టేటిమిట్ట లబ్ధిదారులను ఎంపిడిఒ చెక్‌లిస్ట్ ద్వారా పరిశీలించి వారి అర్హతలను సమగ్రంగా పరిశీలించారు . ప్రతి ప్రభుత్వ పథకానికి సంబంధించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తూ ప్రభుత్వ ఫలాలను అర్హులైనప్రతి ఒక్కరికి అందజేయడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలన్నారు .ఈకార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.మల్లిఖార్జున, వాలంటీర్ హిమబిందు, చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పికెపాడుకు ఆర్టీసి బస్‌ను ఏర్పాటు చేయాలి



**అనంతసాగరం, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామానికి ఆర్టీసి సేవలు పునరుద్ధరించాలని గ్రామ సర్ప ంచ్ కత్తి లావణ్య మంగళవారం ఆత్మకూరు డిపో మేనేజర్ ఎస్.కె. కరిముస్సీసాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కత్తి లావణ్య మాట్లాడుతూ కంభంపాడు గ్రామం నుంచి ఆర్టీసి సేవలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో ఈ గ్రామానికి నెల్లూరు నుంచి ఆర్టీసి బస్సు సేవలు ప్రజలు వినియోగించుకునే వారిని గత పరిసంవత్సరాల నుంచి కంభంపాడు గ్రామానికి ఆర్టీసి సేవలు నిలిచిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఆత్మకూరు నుంచి కంభంపాడు గ్రామానికి ఆర్టీసి సేవలు నడపాలని ఆమె కోరారు. అలాగే ఉప్పలపాడు బైపాస్ మీదుగా బెంగుళూరుకు వెళ్ళే బస్సును కమ్మవారిపల్లి , కంభంపాడు, సోమశిల, రాజుపాళెం మీదుగా వెళ్ళేలా చూడాలని డిపో మేనేజర్‌కు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపెంట రోడ్డులో టిడిపి వినూత్న నిరసన ప్రదర్శన



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున వెళ్తున్న తుమ్మలపెంట రోడ్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో మంగళవారం వినూత్న రీతిలో నిర్వహించిన నిరసన ప్రదర్శన కావలి ప్రజల్ని ఆకట్టుకుంది. తుమ్మలపెంట రోడ్డులో పడిన గుంతలలో వైసిపి పార్టీ రంగులు వేశారు. ఆ గుంతలలో వాహనం పడినట్లుగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. కావలి పట్టణం నుంచి తీర ప్రాంత గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అయిన తుమ్మలపెంట రోడ్డు వైసిపి నేతల చేతగాని పరిపాలన వల్ల గుంతలమయమై పోయిందన్నారు. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయన్నారు. తుమ్మలపెంట రోడ్డుకు ఇరువైపుల వున్న నీటి పారుదల కాలువల్ని కబ్జా చేశారన్నారు. అక్రమ రియల్ ఎస్టేట్ ఈ ప్రాంతంలో రాజ్యమేలుతుందన్నారు. నీటి పారుదలను రియల్టర్లు అడ్డుకోవడంతో వర్షం పడితే మోకాలిలోతు నీరు నిలిచిపోతుందన్నారు. దీనికి తోడు అక్రమ గ్రావెల్ రవాణా వల్ల రోడ్డు దెబ్బతినిందన్నారు. వైసిపి మూడేళ్ళపాలనలో ఈ రోడ్డు అభివృద్ధిని విస్మరించారన్నారు. తీర ప్రాంత మత్స్యకారుల రాకపోకలు కష్టతరంగా మారాయన్నారు. ప్రమాదాలకు నిలయంగా ఈ రోడ్డు వుందన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి రోడ్డుకు ఇరువైపుల వున్న కాలువలను పునరుద్దరించడంతో పాటు తుమ్మలపెంట రోడ్డు అభివృద్దిని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, అన్నపూర్ణ శ్రీను, జ్యోతిబాబురావు, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, తటవర్తి వాసు, ఉప్పుటూరి బాలగురుస్వామి, దేవకుమార్ మాదిగ, షేక్ రఫి, మంచాల ప్రసాద్, ఉప్పాల వెంకయ్య, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయంలో 545 రకాల సేవలు



**విడవలూరు సెప్టెంబర్ 13 ప్రభాత వార్త** సచివాలయంలో 545 రకాలు సేవలు అందుబాటులో ఉన్నాయని వావిళ్ళ పంచాయితీ సెక్రటరీ ఎం కిష్ణయ్య తెలిపారు. ఈ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలందరు సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో వివరాలు కావాలంటే సంబంధిత వాలింటర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. సచివాలయాల వద్ద పూర్తి స్థాయిలో పథకాలు బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులున్నారు.

## యర్రంరెడ్డి మా పార్టీలోకి వద్దు యర్రంరెడ్డిని మా పార్టీలోకి ఆహ్వానించలేదు



**బుచ్చి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని టిడిపిలోకి ఆహ్వానించలదని....... ఆయన మా పార్టీలోకి వద్దు అని తెలుగుదేశం నాయకులు విలేఖర్ల సమావేశంలో స్పష్టం చేశారు. టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మాట్లాడుతు యర్రంరెడ్డి పార్టీని వీడి వెళ్లేటప్పుడు కూడా ఆయనను మేము అడ్డుకోలేదని స్పష్టం చేశారు. టిడిపికి బలం లేకపోతే మున్సిఫల్ ఎన్నికలలో అన్ని కుయుక్తులు దేనికి పన్నారని ఆయన విమర్శించారు. 3 వార్డులు మేము గెలిస్తే ఒక్క వార్డు మీరు రాజకీయాలు చేసి అధికారుల ద్వారా దానిని కైవశం చేసుకున్నారని విమర్శించారు. అన్ని రకాల కుయుక్తులు పన్నితే ప్రతి వార్డులో మీ అభ్యర్ధులు ఎంత మెజార్టీతో గెలిచారో ఒక్కసారి మననం చేసుకోవాలని విమర్శించారు. టిడిపి బలం లేదు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. టిడిపి పార్టీ 40 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ అని ఏ ఒక్క నాయకుడిపైన ఆదారపడి లేదని ఆయన స్పష్టం చేశారు. 2006లో సంగం బ్యారేజి సాధించింది పోలంరెడ్డి అవునో కాదా శిలాఫలకంలో చూసుకోవాలని అన్నారు. 2015లో సంగం బ్యారేజిని చంద్రబాబునాయుడుతో కలిసి వివరించింది పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కాదా ! అని వారు పోటోలతో సహా సాక్ష్యాలు చూపించారు. వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి వాస్తవాలు తెలుసుకొని విమర్శలు చేయాలని హితవు పలికారు. అనంతరం జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు యర్రంరెడ్డిని మేము పార్టీలోకి ఆహ్వానించలేదని అన్నారు. వైసిపి నాయకులు ఇప్పగుంట విజయ్‌భాస్కర్‌రెడ్డి, కోడూరు మదుసూదన్‌రెడ్డి టిడిపివే లేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. మా పార్టీని విమర్శించే స్దాయి మీకు ఉందా అని ఆయన విమర్శించారు. మేము ఏ రోజు మీ ఎమ్మెల్యే గురించి మాట్లాడలేదు. మీరు నోరు తెరిస్తే మానాయకుడు పోలంరెడ్డిని విమర్శించి మీడియాలో పోకస్ కావాలనుకుంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం జూగుంట పురుషోత్తమ్ మాట్లాడుతు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి పార్టీలోకి రావడం ఎవ్వరికి ఇష్టం లేదని అన్నారు. ఆయనను పార్టీలోకి ఎవ్వరు ఆహ్వానించలేదని చెప్పారు. బుచ్చిరెడ్డిపాలెం మండలలో టిడిపి బలంగానే వుందని టిడిపికి ప్రజల అండవుందని అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య మాట్లాడుతు అంతర్గత కుమ్ములాటలతో సతమతమైయ్యేది వైసిపి అది ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. ప్రజాబలం మాకుందని అన్నారు. మున్సిఫల్ ఎన్నికలలో టిడిపి దెబ్బకు బయపడి అదర్మ యుద్ధం చేసింది మీరు కాదా ! ఒక్కసారి మీ మనసాక్షిని ప్రశ్నించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా బిసి నాయకులు బత్తల హరికృష్ణా మాట్లాడుతు 13 పంచాయితీలలో 3 పంచాయితీలు కైవశం చేసుకున్నాం. మున్సిఫల్ ఎన్నికలలో మీ కౌన్సిలర్లు ఎంత మెజార్టీతో గెలిచారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి అని అన్నారు. స్మశానాలు సైతం ఆక్రమించింది మీరు అని ఆయన విమర్శిచేశారు. రైతుల రుణమాఫీ ఎక్కువ జరిగింది టిడిపిలో కాదా అని ఆయన ప్రశ్నించారు. మాకు గట్టి నాయకత్వం ఉంది ఎవ్వరి నాయకత్వం మాకు అవసరం లేదని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, బత్తల హరికృష్ణ, జూగుంట పురుషోత్తమ్, బండ్ల కొండయ్య, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, తాళ్ల నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్, మైనార్టీ నాయకులు షేక్ అక్తర్, షబ్బీర్, సర్దార్, సందానీ, యజ్దాని, షబ్బీర్, వల్లూరు శ్రీనివాసులు, దశరద్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమ పథకాలు అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీ



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల్ని చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ అడ్డుకుంటుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తెలిపారు. పేద ప్రజల కోసం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా సియం ప్రవేశపెట్టడం ఎంతైనా అభినందనీయమని తెలిపారు. కావలి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా వున్న వైఎస్ఆర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజలు, ముస్లిం మహిళలతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా కోర్టులకు వెళ్లి నిలుపుదల చేద్దామని ప్రతిపక్షాలు చూస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలకు వేరే పనిలేదన్నారు. ప్రజలకు కావాల్సిన అవసరాలు జగనన్న తీరుస్తున్నారన్నారు. ఎక్కడ అయితే వాలంటీర్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందో వారిపై నిందలు మోపుతున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామస్వరాజ్యాన్ని తీసుకువస్తే వారిని నిలుపుదల చేద్దామని చూడడం తప్ప ప్రతిపక్షాలకు మరే పనిలేదని దుయ్యబట్టారు. ఏమి చేయాలో దిక్కుతోచక ఎక్కడ శవాలు వుంటాయా, ఎవరు చనిపోతారా అక్కడ కూర్చొని శవ రాజకీయాలు చేద్దామని గుంటనక్కల్లాగా తెలుగుదేశం పార్టీ నాయకులు కాచుకొని కూర్చొని వున్నారని ఎద్దేవ చేశారు. కావలి ముసునూరులో దళిత సోదరుడు చనిపోతే టిడిపి నాయకులు ఏ విధంగా శవ రాజకీయాలు చేశారో మనందరం చూశామన్నారు. మాది ఒక్కటే ఆశయమని జగనన్న బాటలో నడుస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పదకాలు అందించడమే మా ధ్యేయమన్నారు. కావలి కనకపట్నం చేసేందుకు అహర్నిశలు పాటుప డుతు న్నామన్నారు. టిడిపి నాయకులు అభివృద్ధిని అడ్డుకోవద్దని, అడ్డుకుంటే ఆ పార్టీ వినాశనమే తప్ప ఎటువంటి ఉపయోగం వుండదన్నారు. అభివృద్ధిని గతంలో అడ్డుకోవడం వల్లే ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని మరలా అడ్డుకుంటూ పోతే తెలంగాణాలో టిడిపికి ఏ గతి పట్టిందో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఏ కుటుంబానికైనా సహాయం చేయండని ఎవరు అడ్డుకోరని తెలిపారు. శవ రాజకీయాలు చేద్దామా అని నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, టిడిపి నాయకులు చూస్తుంటే గత పరిస్థితులు మరలా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కుందుర్తి కామయ్య, జంపాని రాఘవులు, షాహుల్ హమీద్, ఖమర్‌బాబు, పర్విన్‌జాని, నాగేశ్వరమ్మ, దేగా రామయ్యయాదవ్, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రానున్న రెండేళ్ళలో 2 కోట్లతో మేజర్ పంచాయతీలు అభివృద్ధి



**బిట్రగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలను రానున్న రెండు సంవత్సరాలలో రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. విశ్వనాధరావుపేట పంచాయతీలోని 2వ సచివాలయం పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మేజర్ పంచాయతీలలో అధ్వానస్థితిలో వున్న రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి 2 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నాడు-నేడు రెండో దశ క్రింద మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ హైస్కూలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ పంచాయతీలో రైల్వే పరంగా నిరుపయోగంగా వున్న స్ధలాల్ని సద్వినియోగంలోకి తెచ్చేందుకు జిల్లా మంత్రులు, పార్లమెంటు సభ్యులు సహకారంతో మరోమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికే రామాయపట్నంలో ఓడరేవు, దామవరంలో విమానాశ్రయం, జువ్వలదిన్నెలో షిపింగ్ హార్బర్ మంజూరై పనులు పూర్తవుతున్న నేపథ్యంలో రైల్వే పరంగా కూడా ఇక్కడ ఆస్తులు సద్వినియోగంలోకి తీసుకువస్తే కావలి నియోజకవర్గంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆయన ఆరా తీశారు. ఆయన వెంట తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో గోవిందరావు, గ్రామ సర్పంచ్ గందూరు మంజుల, జెడ్పిటీసీ మద్దిబోయిన కీర్తన, మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసిలు మద్దిబోయిన పద్మ, ఎ.కె.సుందర్‌రాజ్, నేతలు గందూరు శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, నిర్మల్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో సమస్యల పరిష్కారం



మర్రిపాడు, (ఆత్మకూరు) సెప్టెంబర్13, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులు నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించి ప్రజలకు చేరువ కావాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెర్లో యడవల్లి వైసిపి నాయకులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనం



తరం ఆయన సచివాలయ పరిధిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అధికారులతో రివ్యూ చేపట్టారు. ఈసందర్బంగా పెన్షన్లు, రెవెన్యూ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు .ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం కన్నా మిన్నగా సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. దేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న పథకాలపై మిగతా రాష్ట్రాలు ప్రశంసిస్తున్నా రన్నారు. కరోనా కష్టకాలంలో సైతం లెక్కచేయక నవరత్నాల పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అంచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహ న్‌రెడ్డేనన్నారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా నిలబడి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అప్పుడే ప్రభుత్వానిక మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** ఎంతో అధ్వానంగా వున్న కావలి తుమ్మలపెంట రోడ్డుని ఈ నెలాఖరులోగా నిర్మించాలని లేనిపక్షంలో ఆర్అండ్‌బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. మాలేపాటి ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుఆర్అండ్‌బి కార్యాలయానికి వెళ్లి అధికారుల్ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాలేపాటి మాట్లాడారు. తీర ప్రాంతాల గ్రామాలకు వెళ్లే ప్రధానమైన తుమ్మలపెంట రోడ్డు గుంతలమయమై అధ్వానంగా తయారైందన్నారు. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నా యన్నారు. అధికార పార్టీ కానీ, అధికారులు కానీ ఈ రోడ్డును పట్టించుకోవడం లేదన్నారు. ఎంతో ప్రమాదకరంగా మారిన తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం ఈ నెలాఖరులోగా చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్అండ్‌బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, అన్నపూర్ణ శ్రీను, జ్యోతిబాబురావు, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, తటవర్తి వాసు, ఉప్పుటూరి బాలగురుస్వామి, దేవకుమార్ మాదిగ, షేక్ రఫి, మంచాల ప్రసాద్, ఉప్పాల వెంకయ్య, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలిని దేశంలోనే అగ్రభాగాన నిలపాలన్నదే జీవితాశయం



**కావలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలపాలన్నదే జీవితాశయమని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, కందుకూరి గ్రూప్ ఆఫ్ చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ తెలిపారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన సమావేశంలో బోర్డు ఆఫ్ ట్రేడ్ సభ్యులుగా మొదటి సారిగా కందుకూరి వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కామర్స్, ఇండస్ట్రీ మినిస్టర్ పీయూష్‌గోయల్‌కు, కేంద్ర ప్రభుత్వానికి కందుకూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కందుకూరి మాట్లాడారు. భారతదేశంలో ఎగుమతులు ఏ విధంగా వృద్ధి చెందాలనే విషయంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం 29 మందిని బోర్డు ఆఫ్ ట్రేడ్ సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలో నన్ను నియమించడం జరిగిందని తెలిపారు. నా బాధ్యత మరింత పెంచిందని దేశ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తులు పెంచడం, ఎగుమతులపై సమావేశంలో చర్చ జరిగిందని తెలిపారు. భారతదేశం నుండి ఎగుమతులపై అధ్యయనం చేసి ఫారిన్ ట్రేడ్ పాలసికి తగిన సూచనలు, సలహాలు గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.

## మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...ఇక్కడే ఇళ్ళు కట్టుకోండి



**బిట్రగుంట, సెప్టంబర్13, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాదరావుపేట మేజర్ పంచాయతీలో జగనన్న లేఅవుట్లను మంగళవారం సాయంత్రం కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆర్.డి.ఒ శీనానాయక్‌తో కలసి పరిశీలించారు. ఇక్కడ మంజూరైన లేఅవుట్లలో చెరువు మునక, పల్లపు ప్రాంతాలలో లబ్దిదారులు ఎవరూ కట్టుకునేందుకు ముందుకు రాకపోవడంతో లబ్దిదారులు వినతిమేరకు ఎం.ఎల్.ఎ కావలి ఆర్.డి.ఒను పిలిపించి సమస్య వివరించగా పంచాయతీలో ఈలేఅవుట్లలో ఇప్పటికే అభివృద్దికోసం నిధులు ఖర్చుచేశామని ప్రత్యామ్నాయం లేనందున అబ్దిదారులకు సౌకర్యంగా వీటిని అభివృద్ధి చేస్తామని ఇక్కడే గృహాలు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. దీంతో ఎం.ఎల్.ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి మోడల్ లేఅవు ట్‌లుగా తయారు చేస్తామని ఇందుకు ప్రజా ప్రతినిదులు అబ్దిదారులకు నచ్చచెప్పాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ గందూరు. మంజుల, జట్.పి.టి.సి మద్దెబోయిన. కీర్తన, మండల వై.సి.పి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, నేతలు పాశం. రవీంద్రబాబు, గందూరు. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిఆర్వోచే భవన నిర్మాణ మరమ్మత్తుల పరిశీలన



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కలెక్టరేట్ ఆవరణంలో ఇటీవల కోర్టు భవనాలు కొనసాగిన భవనానికి జరుగుతున్న మరమ్మత్తు పనులను జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మంగళవారం పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణంలోని కలెక్టరేట్‌కు చెందిన ఈ భవనంలో ఇటీవల వరకు కోర్టులు కొనసాగగా తాజాగా తిరిగి కలెక్టరేట్ వారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. రూ. 35 లక్షల రూపాయల హౌసింగ్ నిధులతో ఈ భవనం ఆధునీకరణ పనులు, మరమ్మత్తులు జరుగుతున్నాయి. డిఆర్వో వెంకటనారాయణమ్మ మంగళవారం ఆయా పనులను పరిశీలించి కాంట్రాక్టర్ రమేష్‌కు పలు సూచనలు చేశారు.

## జలజీవన్ మిషన్ పనులు ప్రజలకు ఉపయోగకరం



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జలజీవన్ మిషన్ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసకుమార్ అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సబ్ డివిజన్ పరిధిలో జలజీవన్ మిషన్ పథకం కింద 34.18 కోట్ల వ్యయంతో 332 పనులు మంజూరయ్యాయన్నారు. అందులో 157 పనులు పూర్తికాగా మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ పథకం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు ప్రజలు కూఢ స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలన్నదే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ పథకం అమలుకు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ పథకం మరింత విజయవంతం అవుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రజలు భావించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ముఖ్యంగా గ్రామ సచివాలయాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి రోజూ ఉదయం ట్యాంకులను క్లోరినేషన్ చేయించి అరగంట తర్వాత నీరు వదిలేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో వాటర్ టెస్టింగ్ కిట్లు కూడా అందజేయడం జరిగిందన్నారు. కోవూరు సమీపంలోని పెన్నానదిలో 1.8 కోట్ల వ్యయంతో పైలెట్ ప్రాజెక్టు పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. జగనన్న కాలనీల్లో 64 బోర్ల పనులు మంజూరు కాగా అందులో 63 పనులు పూర్తయ్యాయని, ఒక పనికి మాత్రం రీ టెండర్ వేయాల్సి ఉందన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో 9 కోట్ల వ్యయంతో 36 రక్షిత నీటి పథకాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రధానంగా తమ శాఖ ద్వారా జలజీవన్ మిషన్, జగనన్న కాలనీల్లో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ డీఈ లీలాప్రకాష్, ఏఈలు జగదీష్, విజయ్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## టిడ్కో గృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నేతలు వినతి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** టిడ్కో గృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో టిడ్కో నివాసితులతో మంగళవారం నెల్లూరు కార్పొరేషన్ ఆఫీసు వద్ద నిరసన తెలిపి అనంతరం కమిషనర్ హరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నెల్లూరు నగర కన్వీనర్ అరిగెల నాగేంద్రసాయి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో భగత్‌సింగ్ కాలనీ వద్ద సుమారు 5వేల మందికి టిడ్కో గృహాలు మంజూరు చేశారన్నారు. ప్రజలు తమ సొంత ఇంటి కలగా అక్కడ అడుగు పెట్టారని, అయితే అక్కడ ప్రారంభం నుంచి సమస్యల వలయంలో చిక్కుకున్నట్లుగా టిడ్కో గృహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని కమిషనర్‌కు వివరించామని తెలిపారు. ప్రధానంగా తాగునీటికి బదులు కొళాయిల్లో బురదనీరు వస్తుందన్నారు. టిడ్కో పరిసర ప్రాంతాల్లో పందుల సంచారం ఎక్కువగా ఉందని, దీనిని వలన వ్యాధులు ఎక్కువవుతన్నాయన్నారు. అలాగే వీధి లైట్లు సరిగా లేవని, దీని వలన విషపురుగులు ఎక్కువై ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నారని బాధను వ్యక్తపరిచారు. నిర్మాణ లోపం, నిర్లక్ష్యం వలన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందన్నారు. మురుగునీరు ఇళ్ల గుండా రోడ్ల మీదకు వస్తుండడంతో భరించలేని దుర్వాసన వ్యాప్తి చెందుతుందన్నారు. డ్రైనేజీ బాగు కొరకు వ్యక్తిగతంగా ప్రతి నెలా ఒక్కసారైనా లబ్ధిదారులై సొంత నిధులతో రిపేరు ఖర్చుల కోసం వేలకు వేల రూపాయలు వెచ్చిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు మూడు రోజులకోసారి రావడంతో నిత్య కాలకృత్యాలకు, స్నానాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు, సిపిఐ నగర నాయకులు షేక్ ముక్తియార్, సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర, కె.స్టాలిన్, వి.ప్రత్యూష్‌లతో పాటు నివాసితులు రసూల్, పద్మమ్మ, మాధవి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరులోని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన సినాఫ్ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని పాఠశాల ఏజీఎం రవివర్మ, కోఆర్డినేటర్ రాఘవరెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు మంగళవారం నారాయణ పాఠశాలలో విద్యార్థుల అభినందన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు ప్రతిభ చూపి ప్రశంసాపత్రాలు పొందారన్నారు. ఇటువంటి విజయాలు రానున్న రోజుల్లో పాఠశాలకు మరింత పేరుప్రతిష్టలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఏపిఆర్ఎస్ఏ నేతలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్ఎస్ఏ) జిల్లాసంఘ నేతలు జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి నేతృత్వంలో మంగళవారం క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిశారు. నెల్లూరులో ఆఫీసర్స్‌క్లబ్ ఏర్పాటుచేయాలని కోరడంతోపాటు నవంబరులో గుంటూరుజిల్లాలో జరిగే రెవెన్యూ ఉద్యోగుల క్రీడలకు సహకరించాలని వారు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. నెల్లూరులోని పినాకినీ గెస్ట్‌హౌస్ వెనుక పూర్వపు ఐఏఎస్ అధికారి జన్నత్‌హుస్సేన్ ఉద్యోగుల మానసిక ఉల్లాసం కోసం ఆఫీసర్స్ క్లబ్ పేరుతో ఏర్పాటుచేసిన షటిల్‌కోర్టు, వ్యాయామశాల శిధిలావస్థకు చేరుకొని నిరుపయోగం వుందని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఏపిఆర్ఎస్ఏ నేతలు ఆయా ఆఫీసర్స్‌క్లబ్‌ను పునరుద్ధరించాలన్నారు. ఇక నవంబరు 11, 12, 13 తేదీలలో గుంటూరులో జరిగే 6వ రాష్ట్రస్దాయి రెవెన్యూ క్రీడలు-సాంస్కృతిక ఉత్సవాలు-2020 కి సహాయ సహకారాలతో కూడిన అనుమతులు ఇవ్వాలని కోరుతూ ఏపిఆర్ఎస్ఏ జిల్లా ప్రతినిధులు కలెక్టర్‌కు మరో వినతిపత్రం అందజేశారు. ఈ క్రీడలకు ప్రతి జిల్లా నుండి 65 మంది క్రీడాకారులు పాల్గొనాల్సివుందన్న వారు జిల్లా నుండి ఆయా క్రీడాపోటీలకు ఉద్యోగులు వెళ్లేలా సహాయ సహకారాలతో కూడిన అనుమతులు ఇవ్వాలని వారా వినతిపత్రంలో కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసినవారిలో ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డితో పాటు సతీష్, డేనియల్‌పేటర్, శేషయ్య, మురళి, బాలకోటమ్మ తదితరులున్నారు.

## నూతన పొడులను విడుదల చేసిన ఎంటిఆర్ ఫుడ్స్

**నెల్లూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** గత అనేక సంవత్సరాలుగా అందరి మన్ననలు పొందుతూ తెలుగురాష్ట్రాల్లో అత్యధిక విక్రయాలు సాగిస్తున్న ఎంటిఆర్ ఫుడ్స్‌వారు వారి నూతన పొడిలను జిల్లా మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఇప్పటికవరకు అందుబాటులో ఉన్న ఇడ్లీ పొడి, చట్నీ పోటీ, కంది, కరివేపాకు, మసాలా, వంటి పొడిల శ్రేణులోకి సాంప్రదాయబద్ధంగా గృహిణులే తయారు చేసే నూతన ఉత్పత్తులను మార్కుట్‌లోకి విడుదల చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలోని గృహిణులు ఈ పొడిలను తయాను చేసినప్పటికీ వాటి క్వాలిటీ విషయంలో కంపెనీ ఎటువంటి ఏమరపాటు ప్రదర్శించదరి స్పష్టంచేశారు. వినియోగదారులకు ఇంటి రుచులను అందించటమే ద్యేయంగా ఈ పొడిలను ఏర్పాటుచేశామన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో ఈ తరహా ప్రయోగం ఇదే మెదటి సారి అని తెలిపారు. ఉత్తమమైన మూల పదార్థాలతో తయారు చేస్తున్న పొడులకు అత్యుత్తమైన మన్నికుంటుందన్నారు. 20గ్రాముల పాకెట్ రూ.10కి అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు.